


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 248 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 29-12-2025 | పేజీలు-8 | వెల: రూ. 5.00

# నేటి నుంచి సభాపర్వం

## ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు ప్రారంభం



- అసెంబ్లీ ఏర్పాట్లపై సమీక్షించిన మండలి ఛైర్మెన్, అసెంబ్లీ స్పీకర్
- కృష్ణా, గోదావరి జలాలే ఎజెండాగా అసెంబ్లీ
- వీబీ జీ రామ్ జీ, సర్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు
- ఈసారైనా ప్రజా సమస్యలు చర్చకొచ్చేనా?
- మెట్రో, ఉపాధి భారాలపై సర్కారు ఏం చెప్తుందో?

సభకు రానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్

అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతల విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లు, ప్రతి సవాళ్లతో రాష్ట్రంలో బయట రాజకీయ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కిన నేపథ్యంల సోమవారం నుంచి ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశాలకు గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ రానుండటంతో సభ లోపలి వాతావరణం కూడా మరింత వేడెక్కనుంది. శాసనసభకు హాజరయ్యేందుకు వీలుగా ఆయన ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్ నుంచి ఆదివారం నాటికే హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ నీటి వాటాలపై ఇరు పక్షాల నేతలు పరస్పరం నిప్పులు చెరగబోతున్నారనేది స్పష్టంగా కనబడుతోంది. ఈ మేరకు అధికార, ప్రధాన ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకున్నాయి. సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్న శాసనసభ,

-మిగతా 2 లో



## కేరళలో బీజేపీని పెంచుతున్న కాంగ్రెస్

- ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శ
- మట్టత్తూర్‌లో హస్తం గుర్తుతో గెలిచినవారంతా కమలం పార్టీలోకే..

తిరువనంతపురం

కాంగ్రెస్ సంస్థాగతంగా క్షీణించడం కేరళలో బీజేపీకి బలంగా మారుతోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. కేరళలో కాంగ్రెస్ ఎన్నడూ లేని క్షీణ దశకు చేరుకుందని తెలిపారు. త్రిస్సూర్ జిల్లాలోని మట్టత్తూర్ గ్రామ పంచాయితీలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులు పార్టీ మారారని తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ద్వారా బీజేపీ అత్యధికంగా లాభపడిందని పేర్కొన్నారు. ఇలాంటి రాజకీయాలు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు సాధారణమే అయినా, కేరళకు కొత్త అని

-మిగతా 2 లో



## నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో భారత్ దాడి

- 36 గంటల్లో కనీసం 80 డ్రోన్లను పంపారు
- మేము 80 డ్రోన్లలో చాలా వాటిని అడ్డుకోగలిగాము
- అంగీకరించిన పాక్ విదేశాంగ మంత్రి

ఇస్లామాబాద్

భారత వైమానిక దళం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందనే విషయాన్ని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ అంగీకరించారు. మే నెలలో భారత్ 80 డ్రోన్లతో ఈ దాడిని నిర్వహిం చిందని, ఇది జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగిందని పాక్ ప్రభుత్వం తెలిపింది. పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ "వారు (భారత్) పాకిస్తాన్ వైపు డ్రోన్లను పంపారు. 36 గంటల్లో కనీసం 80 డ్రోన్లను

-మిగతా 2 లో

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము

- ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ప్రయాణం

కార్వార్

రాష్ట్రపతి, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్నాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్ షీర్ లో ఆమె బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్



జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.

## వివాదాలపై ఆరా

- నీటిపారుదలశాఖపై సీఎం సమీక్ష
- అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ



హైదరాబాద్

నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్‌తో పాటు ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సోమవారం నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు.

-మిగతా 2 లో

## దౌత్యం విఫలమైతే బలప్రయోగమే

- సైనిక చర్య ద్వారా ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ చేపడతాం'
- ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక
- రష్యా శుక్రవారం రాత్రి ఉక్రెయిన్‌పై యాభై డ్రోన్లు, నలభై క్షిపణులను ప్రయోగం



మాస్కో

శాంతియుత మార్గాల ద్వారా ఘర్షణకు ముగింపు పలికే విషయంలో ఉక్రెయిన్‌కు పెద్దగా ఆసక్తి ఉన్నట్లు కన్పించడం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. దౌత్యం విఫలమైన పక్షంలో బలప్రయోగం ద్వారా 'ప్రత్యేక సైనిక చర్య'కు దిగుతామని ఆయన ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై రష్యా తన సైనిక చర్యలను తీవ్రతరం చేసింది. మరోవైపు ఉక్రెయిన్, అమెరికా అధ్యక్షులు జెలెన్‌స్కీ, డోనాల్డ్ ట్రంప్ మధ్య ఆదివారం ఫ్లోరిడాలో సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పుతిన్ చేసిన హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'సమస్యను శాంతియుతంగా

-మిగతా 2 లో

## రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు

### కృష్ణా జలాలపై కేసీఆర్ అసత్య ప్రచారం



- ముందు కూతురు కవిత లెక్కలకు సమాధానం చెప్పాలి
- నల్లగొండ యువ చైతన్య ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,

కృష్ణా జలాలపై మాజీ సీఎం కేసీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నాడని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. తాను అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఏపీ రాష్ట్ర సీఎం జగన్‌కు వత్తాసు పలికి తెలంగాణకు అన్యాయం చేశాడని మండిపడ్డారు. 24 నెలలుగా ఫాంహౌసకే పరిమితమైన కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. రెండేళ్ల తర్వాత తమ ప్రభుత్వ లెక్కలు చూస్తానంటున్న కేసీఆర్.. ముందు ఆయన కూతురు కవిత అడిగిన లెక్కలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు

-మిగతా 2 లో

## శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తోంది

- సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్



హైదరాబాద్

శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం శాసనసభలోని బీఆర్ఎస్ ఎల్పీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. సభలో మొత్తం 18 కమిటీలకు ఏ ఒక్క కమిటీని వేయలేదని ఎద్దేవా చేశారు. ఎస్టిమెట్ కమిటీకి ఎంపికైన పద్మావతి ఎందుకు రాజీనామా చేశారని ప్రశ్నించారు. సభలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ లేవనెత్తిన ఏ అంశాన్ని కూడా చర్చించడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కార్ సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే..కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు

-మిగతా 2 లో

# కేరళలో బీజేపీని పెంచుతున్న కాంగ్రెస్

మొదటి తరువాయి



విజయన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన ఒక పోస్టు చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలహీనతలను ఉపయోగించుకుని బీజేపీ విజయం సాధించిందని తెలిపారు. అరుచణా ప్రదేశ్‌లో ఇదే జరిగిందని, అక్కడ ముఖ్యమంత్రితో సహా 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 43 మంది ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారని విజయన్ గుర్తుచేశారు. 2019లో గోవాలో, ఆ తర్వాత మళ్లీ 2021లో పుదుచ్చేరిలో అరుణాచల్ ప్రదేశ్ మోడల్‌ను బీజేపీ పునరావృతం చేసిందని గుర్తు చేశారు. 2019లో గోవాలో కాంగ్రెస్ పార్టీ బీజేపీలో పూర్తిగా విలీనం కాగా, పుదుచ్చేరిలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బీజేపీ బేరసారాలు నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేరళలో ఈ నమూనాను అమలు చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని విమర్శించారు. గ్రామ పంచాయితీలో ఎల్‌డీఎఫ్ పాలనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ బీజేపీతో జత కట్టిందని, మట్టత్తూర్ కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులంతా బీజేపీలోకి ఫిరాయించడం త్వరలో ఒక ప్రవాహంలా మారుతుందని పెర్కొన్నారు. కాంగ్రెస్‌కు వేసిన ఓట్లు బీజేపీకి వేసినట్లుయిందని అన్నారు. కాంగ్రెస్‌ను కొనుగోలు చేయగల ఒక వస్తువుగా బీజేపీ భావిస్తోందన్నారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆర్ఎస్ఎస్‌లోకి చేర్చుకోవడం ద్వారా ప్రజల తీర్పును దెబ్బతీయడానికి బీజేపీ సిద్ధంగా ఉందని విజయన్ హెచ్చరించారు.

# నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో భారత్ దాడి

మొదటి తరువాయి




పంపారు మేము 80 డ్రోన్లలో చాలా వాటిని అడ్డుకోగలిగాము. అయితే కొన్ని డ్రోన్‌లు సైనిక స్థావరాన్ని దెబ్బతీసాయి. ఈ దాడిలో సిబ్బంది కూడా గాయపడ్డారు" అని తెలిపారు. ఈ దాడిలో తమ సైనిక స్థావరానికి జరిగిన నష్టం, సిబ్బందికి అయిన గాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించడం గమనార్హం.

# వివాదాలపై ఆరా

మొదటి తరువాయి

సమావేశాల్లో ప్రాజెక్ట్ సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని వివాదాలపై దృష్టి సారించారు.గత సర్కార్ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, పురోగతి, రెండేండ్లుగా చేపట్టిన పనులపై సమావేశంలో చర్చించారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి చర్చ జరిగినట్టు తెలిసింది. అసెంబ్లీలో బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవాలని సీఎం మంత్రికి సూచించినట్టు సమాచారం

# దౌత్యం విఫలమైతే బలప్రయోగమే

మొదటి తరువాయి

పరిష్కరించుకోవాలని ఉక్రెయిన్ అధికారులు కోరుకోని పక్షంలో మా ముందు ఉన్న అన్ని లక్ష్యాలనూ సాధిస్తాం. సైనిక చర్య ద్వారా ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ చేపడతాం' అని పుతిన్‌ను ఉటంకిస్తూ రష్యా వార్తా సంస్థ టాస్ తెలియజేసింది. శాంతియుత పరిష్కారం కనుగొనాలన్న తొందరపాటు ఉక్రెయిన్ పాలకుల్లో కన్పించడం లేదని పుతిన్ చెప్పారు. సంవత్సరం క్రితం విదేశాంగ శాఖ సమావేశంలో ఇదే మాట చెప్పానని గుర్తు చేస్తూ ఈ రోజు కూడా ఇవే మాటలు చెప్పాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. రష్యా శుక్రవారం రాత్రి ఉక్రెయిన్‌పై యాభై డ్రోన్లు, నలభై క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో ఓ వ్యక్తి చనిపోగా 27 మంది గాయపడ్డారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ 2022 ఫిబ్రవరిలో మొదలు పెట్టిన యుద్ధాన్ని ఆపే ఉద్దేశం రష్యాకు లేదని విమర్శించారు.



# నేటి నుంచి సభాపర్వం

మొదటి తరువాయి



శాసనమండలి సమావేశాల నిర్వహణకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వాటిపై మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీని ఎన్ని రోజులు నడపాలనే దానిపై సోమవారం నిర్వహించబోయే సభా వ్యవహారాల సంఘం (బీఏసీ) సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అయితే మంగళ, బుధవారాలు అసెంబ్లీకి సెలవులిచ్చి, నూతన సంవత్సరం ప్రారంభం రోజైన బుధవారం ఉభయ సభలను పున:ప్రారంభించాలని చైర్మెన్, స్పీకర్ నిర్ణయించినట్టు సమాచారం. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో తమదే పై చేయంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ప్రకటనలు గుప్పించాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో 'పొలిటికల్ హీట్' మొదలైంది. మాజీ సీఎం కేసీఆర్.. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన వ్యాఖ్యలతో ఆ హీట్ మరింత హీటెక్కింది. ప్రతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్లు, కౌంటర్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి. దీంతో గత పది రోజుల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తిట్లు, శాపనార్థాలు, బూతు పురాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు సోమవారం నుంచి అసెంబ్లీ ప్రారంభం కాబోతోన్న నేపథ్యంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.కాగా కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాలపై గత బీఆర్ఎస్ హయాంలో చేసుకున్న ఒప్పందాలు, ఆ సందర్భంగా ఆనాటి సీఎం కేసీఆర్ చేసిన సంతకాలను సభలో అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో వివరించటం ద్వారా ప్రధాన ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రం తిప్పిపంపినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదంటూ చెప్పటం ద్వారా అధికార ప్రతిపక్షాన్ని డైలమాలో పడేయాలన్నది బీఆర్ఎస్ వ్యూహంగా కనబడుతున్నది. ఈ రకంగా ఆ రెండు ప్రధాన పార్టీలు.. నీళ్లే ఎజెండాగా, ఒకరిపై మరొకరు పై చేయి సాధించుకోవటమే లక్ష్యంగా కత్తులు నూరుతున్నాయి. అందువల్ల రాష్ట్రంలోని అసలు సిసలు సమస్యలు ఈసారైనా చర్చకొస్తాయా? లేదా? అన్నది వేచి చూడాలి. ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలు నత్తనడకన సాగుతోంది.ఆసరా పింఛన్ల పెంపు, తులం బంగారం, చదువుకునే అమ్మా యిలకు స్కూటీలు, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.వెయ్యి, ఆటోవాలాలకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం, మహిళా సమాఖ్యల్లోని మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతు భరోసా పెంపు తదితర హామీల అమలు కోసం పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) బాగానే అమలవుతున్నప్పటికీ మహిళా ప్రయాణీకుల సంఖ్యకు సరిపడా బస్సు లేవనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పండగలు, పెండిండ్ల సీజన్లలో బస్సులు లేక, ఉన్నా వాటిలో సీట్లు సరిపోక మహిళలు గొడవలు పడుతున్న ఘటనలు వెలుగు చూశాయి. అయితే గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలకే ప్రభుత్వ ఆదాయం సరిపోతోందని, అందువల్ల సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోతున్నామని సర్కారు చెబుతోంది. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ రూ.8.50 లక్షల కోట్లు అప్పులు చేశారని కాంగ్రెస్ వాదిస్తోండగా, తమ హయాంలో కేవలం రూ.2.50 లక్షల కోట్ల రుణాలే తీసుకున్నామంటూ బీఆర్ఎస్ తోసిపుచ్చటం గమనార్హం.మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేసుకున్న నేపథ్యంలో రూ.13 వేల కోట్ల భారం ఖజానాపై పడింది. ఉపాధి హామీ చట్టాన్ని మార్చిన కేంద్రం, దాని స్థానంలో వీజీ రామ్‌జీ చట్టాన్ని తీసుకొచ్చింది. అందులోని నిబంధనల ప్రకారం మరో రూ.20 వేల కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. మరోవైపు తెలంగాణలోనూ సర్‌ను అమలు చేసి తీరతామంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రకటించిన దరిమిలా%%% దాంతోపాటు వీజీ రామ్ జీ బిల్లును కూడా వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానించనుందని సమాచారం. ఆ తీర్మానాలను కేంద్రానికి పంపనున్నారని స్పీకర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు

మొదటి తరువాయి

గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలో భారీ యువ చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూడేళ్ల తర్వాత మళ్లీ రేవంత్ రెడ్డే సీఎం అవుతారని స్పష్టం చేశారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం త్యాగాలు చేశారని, 3 సార్లు ప్రధాని పదవి చేపట్టే అవకాశం వచ్చినా సోనియా గాంధీ దేశ శ్రేయస్సు కోసం విలువైన సలహాలిచ్చారని కోమటి రెడ్డి చెప్పారు. సోనియాగాంధీ ఆలోచన నుంచి వచ్చిన ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించాలని చూడటం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. కాగా, ఎన్జీ కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో పాదయాత్రగా మొదలైన ప్రదర్శన.. రామగిరి, బస్టాండ్ మీదుగా క్లాక్ టవర్ కూడలి వరకూ సాగింది.



# శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తోంది

మొదటి తరువాయి

నిర్వహించిందన్నారు. "సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. ఎన్ని రోజులైనా సభ నడుపుతామని డాంబికాలు పలికి.. చివరికి ఒక్క రోజుతో ముగిస్తున్నారు. ఈసారి కనీసం 15 రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారు" అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమే ప్రతిపక్షం బాధ్యత అని స్పష్టం చేశారు.అధికార బలంతో ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. మందబలం ప్రదర్శించి సభను పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ మాట్లాడిన అంశాలను.. బీఆర్ఎస్‌పై మళ్లీ బురద జల్లడానికి అసెంబ్లీని నడుపుతున్నారని విమర్శించారు. 45 టీఎంసీలకు మీరు సంతకం పెట్టారా లేదా సూటిగా చెప్పండని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు ఒప్పుకుంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 45 టీఎంసీలతో రంగారెడ్డిని ఎండబెడుతారా అని నిలదీశారు. డీపీఆర్ వాపస్ వచ్చిందా లేదా? ఆ సంతకం మీదా కాదా? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎరువుల కొరత, రుణమాఫీ, రైతుబంధు, హెల్త్ పాలసీపై 5 లక్షల కోట్ల కుంభకోణం, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, ట్రిపుల్‌ఆర్, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్సీ, డీఏ, ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీ, హైడ్రా బుల్డోజర్‌పై చర్చ జరగాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు



# అసెంబ్లీలో బలమైన స్వరం వినిపించండి

హైదరాబాద్,

అసెంబ్లీలో బలమైన స్వరం వినిపించాలని, సర్కారు వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. బలమైన ప్రజాపక్షంగా నిలబడి, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రాంచందర్‌రావు కీలక భేటీ నిర్వహించారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానాలు రాబట్టే విధంగా బీజేపీ అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. సభలో సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను ప్రభావవంతంగా లేవనెత్తాలని సభ్యులకు రాంచందర్‌రావు సూచించారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ సమావేశానికి రాని ఎమ్మెల్యేలకు ఆయన ఫోన్ చేసి పార్టీ ఉద్దేశాలను వివరించారు.



## హనుమాన్ దేవాలయంలో చారిత్రాత్మక కోనేరుకు పునరుద్ధరణ

-బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం





**షాద్ నగర్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని 10వ వార్డులో గల హనుమాన్ దేవాలయంలోని చారిత్రాత్మక కోనేరును పునరుద్ధరించేందుకు బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం విశేష ఉత్సాహంతో శ్రమదాన కార్యక్రమం జరిగింది. పురావస్తు స్థితిలో ఉన్న ఈ కోనేరులో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ బజరంగ్‌దళ్ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ అధ్యక్షులు కోరమోని హరీ భూషణ్ పటేల్, సీఎస్కే కాలనీ అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి, చరక శివ తదితరులు పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచిన ఈ కోనేరును అభివృద్ధి దిశగా నడిపించేందుకు అందరూ నడుము కట్టి ముందుకు రావడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ అధ్యక్షులు కోరమోని హరీ భూషణ్ పటేల్ మాట్లాడుతూ, "సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే ఇలాంటి చారిత్రాత్మక కట్టడాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ కోనేరును పునరుద్ధరించడం గర్వకారణం. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగాలి" అని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎలిగేడు మండలంలో జెండా ఆవిష్కరణ



**ఎలిగేడు, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, దేశాన్ని నిర్మించిన పార్టీ, తెలంగాణ సాధించి తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలోని త్యాగాలు, పోరాటాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని, ప్రజాస్వామ్యాన్ని బలపరిచిన శక్తి కాంగ్రెస్ అని వివరించారు. ఈ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ఏలేటి వెంకట్ రెడ్డి, రంగులత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్వర రావు, మండిగ రాజ నరసయ్య, కొండ తిరుపతి గౌడ్, ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి.**

---

# అటకెక్కిన రాజీవ్ యువ వికాసం







అబద్ధపు హామీల అలపాటుతో అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానాల అమలులో మాత్రం అడుగడుగునా వెనక్కి తగ్గుతూ ప్రజలను తీవ్ర నిరాశలోకి నెట్టేస్తుంది. నిరుద్యోగులకు వెలుగులు నింపుతామంటూ ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన "రాజీవ్ యువ వికాసం"ప్రారంభ దశలోనే ఊపిరి సలపకుండా ఆగిపోయి, అటకెక్కిన దుస్థితికి చిహ్నంగా మారింది. ఈ సంవత్సరం తొలి త్రైమాసికంలో వేగంగా దరఖాస్తులు స్వీకరించగా, లేటెస్ట్ ఆదాయ, ఈడబ్ల్యూఎస్, కుల ధృవపత్రాలు తప్పనిసరి చేస్తూ నిరుద్యోగుల్ని ఎంఆర్ఓ కార్యాలయాల గేట్లకు కట్టేసినట్టైంది. పత్రాలు తెచ్చుకో, మళ్లీ తెచ్చుకో అన్నట్టుగా నెలలు గడిచినా ఫలితం సున్నా!

"ప్రారంభించాం" అనడమే తప్ప అమలు దిశగా ఒక్క అడుగు కూడా లేదనేది నిరుద్యోగుల వేదన.

**తొమ్మిది వేల కోట్లు....ప్రభుత్వానికి భారమా?**

కేవలం 9,000 కోట్లు కూడా నిరుద్యోగుల కోసం వెచ్చించలేని ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ప్రతిష్టను సంపాదించుకుని - ప్రయోజనం మాత్రం రాజకీయానికి మాత్రమే దక్కిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజా పాలన దినోత్సవాలు జరుపుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చామంటూ ప్రచారం చేయడం

కానీ నిజ జీవితంలో నిరుద్యోగుల కన్నీళ్లపై కనీస శ్రద్ధ లేకపోవడయి ప్రజల్లో ఆగ్రహాగ్ని రగులుతోంది.

**స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు... మాటల్లోనే పరిమితం**

ఉన్నత విద్యలో చదువుతున్న యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామన్న మాటలు

ఈరోజు సర్కారు హెచ్చరిక సెల్‌లలో కూడా కనిపించట్లేదని యువతులు విమర్శిస్తున్నారు.

**ఇంజనీరింగ్-ఫార్మా రీయింబర్స్‌మెంట్?**

ఆ మాటలు కూడా రాజకీయ వేదికలపైనే మిగిలాయి.

రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో తల్లిదండ్రులు బంగారం అమ్మి... పొలాలు తాకట్టు పెట్టి... పిల్లల భవిష్యత్తు కాపాడిన దుస్థితి!

సర్టిఫికెట్లు తెచ్చుకున్నా ం భవిష్యత్తు ఇంకా బంధించిందే.

**నిరుద్యోగ భృతి... దేవుడికే తెలుసు!**

వేనువెంటనే అమలు చేస్తున్నామన్న నిరుద్యోగ భృతి ఇప్పటికీ "రేపు... మర్నాడు..." అంటూ వాగ్దానాల మబ్బుల్లోనే ఆవిరైపోతోంది.

"మన భవిష్యత్తు దేవుడెరుగుగానీ... భృతి రానిదే స్పష్టమూ!" అంటూ యువత ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**ఎన్నికలు ముందుకే... శాసనం వెనుకకే**

**రానున్న మున్సిపల్-కార్పొరేషన్ ఎన్నికల్లో**

ఈ ప్రభుత్వానికి ప్రజలే తగినబుద్ధి చెబుతారు అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇప్పటికైనా - ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నెరవేర్చగలిగినవే ఇవ్వాలని.. ప్రజలు ధ్వనిస్తున్నారు.

వ్యాసకర్త:

బొడ్ల శ్రీరాములు
బిజెపి నాయకులు, కరీంనగర్



# ప్రభుత్వ విద్యారంగ బలోపేతమే ధ్యేయం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**ఎలిగేడు, డిసెంబర్ 28 (నిలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్వగృహం శివపల్లిలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) పెద్దపల్లి జిల్లా శాఖ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి సాటిలేనిదని కొనియాడారు. ప్రజాప్రతినిధుల సహకారంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందనే నమ్మకాన్ని ఉపాధ్యాయులు ప్రజల్లో కలిగించారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, జిల్లాలోని పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, త్రాగునీరు, తరగతి గదుల మరమ్మత్తులు, మూత్రశాలలు, కొత్త తరగతి గదుల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కోట్ల రూపాయలు వెచ్చించి అనేక పనులు చేపట్టినట్లు వివరించారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలను డిగ్రీ కళాశాలల స్థాయికి ఉన్నతీకరించి పేద విద్యార్థినులకు ఉన్నత విద్యను చేరువ చేస్తామని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అత్యాధునిక విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మూతపడే స్థితిలో ఉన్న పాఠశాలలను తిరిగి తెరిపించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 1141 జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలను సమీప హ్యాబిటేషన్లకు అనుసంధానం చేసి పునరుద్ధరించాలని కోరారు. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వ బడుల బాగు కోసం నిరంతరం శ్రమిస్తామని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే విజయ రమణారావు స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, రవికుమార్, మహేందర్ రెడ్డి, అశోక్ కుమార్, శ్రీనివాస్, జిల్లా నాయకులు రవీందర్ రావు, విటల్, ప్రేమ్ సాగర్, మహేష్ కుమార్, రమేష్, కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, లక్ష్మీనారాయణ, రమేష్, మహేందర్, దస్తగిరి తదితర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిప్పర్తిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నల్లగొండ ,డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఆవిర్భావం దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రజాస్వామ్య విలువలు కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సుధీర్, కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్లు జాకటి మోష, రొట్టెల రమేష్, మాజీ ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య,



కిన్నెర అంజి, సీనియర్ నాయకులు అదిములం ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, వంగూరి కిరణ్ , తుమ్మల నాగరాజు , నూకల సైదులు, కిన్నెర రవి, చింతకుంట్ల మధు, బండి సంజీవ, జాకటి భాస్కర్, గుండేబోయిన సైదులు, చింతకుంట్ల నాగరాజు, కిన్నెర రఘు, సిహెచ్ రాము, ఎండి బాబర్, ఊదరి రవి, లావిశెట్టి వీరేశం, నదీమ్, సాగర్, ఎండి గౌస్, సుమన్, సందీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ

-తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.
-భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు.
-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ డిసెంబర్ 28. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ సందర్భంగా ఆదివారం నాడు దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు.జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలి అని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు.అధికారం ఉంది కదా అని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంది.
ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి.

అట్టడుగు పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయిస్తోంది. ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యునూస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వేణుధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నజీర్ అహ్మద్, సురేష్ గౌడ్, రహత్ అలీ, రైస్, పున్నబోయిన సైదులు, గోవింద్ యాదవ్,తుల్చా నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సర్పంచులు కొర్ర రాంసింగ్ నాయక్,బాబు రామ్,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ఖాళీ కుర్చీ" సందేశం
# వాగ్దాన భంగంపై ప్రశ్నించే హక్కు ప్రజలది



ఖాళీ కుర్చీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



రచయిత రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

-మేధా సంపత్తి తెలంగాణ కవుల సొంతం
-సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గంగవరం రామకృష్ణారెడ్డి రచించిన "ఖాళీ కుర్చీ" కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం వనపర్తి పట్టణంలోని టీఎన్జీఓ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, గంగవరం రామకృష్ణారెడ్డి సరళమైన భాషలో సున్నితమైన సామాజిక అంశాలను స్పృశిస్తూ "ఖాళీ కుర్చీ" కవితా సంపుటిని రచించడం అభినందనీయమని అన్నారు. వాగ్దానాల భంగానికి, అధికార ధర్మానికి కుర్చీ మౌన సాక్షిగా నిలుస్తుందని, సామూహిక బాధ్యతలను నెరవేర్చడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు.కవితా సంపుటి పరిమాణంలో చిన్నదైనా, అందులోని నిగూఢార్థం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని అన్నారు. దాశరథి రచించిన "ఆ చల్లని సముద్ర గర్భం" గేయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ప్రకృతిలోని అనేక శాస్త్రాలను స్పృశించిన ఆ గేయం వర్ధమాన యువ కవులకు ఆదర్శంగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు."ఖాళీ కుర్చీ" కవిత వాగ్దానాల భంగం వల్ల సమాజానికి కలిగే ప్రమాదాన్ని బలంగా తెలియజేస్తుందని, ఇది మంచి సామాజిక సందేశమని కొనియాడారు. గంగవరం రామకృష్ణారెడ్డి మంచి రచయితగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సభ సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస. శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, డాక్టర్ వీరయ్య, నారాయణరెడ్డి, డాక్టర్ సురేష్ విశ్వ, నాయకంటి నరసింహ శర్మ, బైరోజు చంద్రశేఖర్, గంధం నాగరాజు, రెడ్డి సేవా సమితి నారాయణరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎండి సత్తార్, కిరణ్, కంటి నిరంజన్ అయ్యా, బుచ్చిబాబు, బుచ్చయ్య నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, సూగురు మురళీ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, మంద రాము, కళావతి,సుగుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పేద ప్రజల గొంతుక సిపిఐ- శ్రీరామ్

**వనపర్తి,డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశంలోని పేద ప్రజల గొంతుక సిపిఐ అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ అన్నారు. సిపిఐ ఆవిర్భవించి 1925 , డిసెంబర్ 26 కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో పానుగల్ మండలం కేతేపల్లిలో శతజయంతి వారోత్సవాలను నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద సిపిఐ జెండాను సీనియర్ నేత కమ్మావుల పెంటయ్య ఆవిష్కరించగా శ్రీరామ్ మాట్లాడుతూ.. శ్రమజీవుల కష్టాలను కడగళ్లను చట్టసభల్లో ప్రజా పోరాటాల్లో వినిపించి పరిష్కారం సాధించిందన్నారు. ప్రతి క్షణం పేదవాడి రక్షణ అభివృద్ధే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తోందన్నారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ స్వాతంత్ర సమరంలో దూకి,సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని తొలిసారిగా పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. వందేళ్ళ ప్రయాణంలోకార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కు అనుకూల చట్టాల నుపోరాడి సాధించిందన్నారు. కష్టమొచ్చినా అన్యాయం జరిగినా పేదలకు మొదట కనిపించేది ఎర్రజెండా సిపిఐ మాత్రమే అన్నారు. దున్నే వాడికి భూమి, గూడు లేని వారికి నీడ అప్పుల్లో ఉన్న వారికి పోరాటాల ద్వారా రుణ విముక్తి కలిగించిందన్నారు.ఆకలితో అలమటిస్తున్న గ్రామీణకూలీలకుఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని సిపిఐ కల్పించిందన్నారు. బిజెపి



ఈ పథకం పేరు మార్చి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని తిప్పి కొట్టాలన్నారు. నైజాం నవాబు ఉక్కు పాదాల కింద తెలంగాణ నలిగిపోతున్న తెలంగాణలో సాయుధరైతాంగ పోరాటం సాగించిందని,4500 మంది పోరాటంలో అమరులయ్యారన్నారు. బాంచన్ నీకాల్మొక్త అనే సామాన్యులచే బంధూకులు పట్టించి దొరలు భూస్వాములను తరిమి కొట్టిందన్నారు. దొరల పీడన నుంచి 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తం చేసి ఎర్రజెండాలు పాతిన మొనగాడు సిపిఐ అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిందన్నారు. దేశంలో బిజెపి మతత్వాన్ని రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని, సంపన్నులు అనుకూల పేదల వ్యతిరేక పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు.హామీలను విస్మరించి, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కావటం లేదన్నారు. ఉపేక్షిస్తే ప్రజలతో తిరస్కరణ తప్పదు అన్నారు. పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని, ప్రజలు ఎర్రజెండా కింద సంఘటితమై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కేతేపల్లి గ్రామ ఉపసర్పంచ్ కృష్ణవేణి,సిపిఐ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ పెంటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కాకం చిన్న నారాయణ, నేతలు కాకం కాశన్న, పరశురాముడు, సంతోష్, రామాంజనేయులు,ఎలగొడ్డు రాముడు, నరసింహ, బోయ చిన్న కురుమయ్య, వెంకటమ్మ, శంకరమ్మ, అంజనమ్మ, దేవమ్మ, బాలపీరమ్మ, ఎల్లమ్మ, దొడ్ల బీరయ్య, ఎజ్జు బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

-ఆర్యవైశ్య సంఘం యువతీ యువకుల ఆనందోత్సవం





ముందస్తు వేడుకలకు ప్రత్యేకంగా అమెరికా నుండి రావడం జరిగిందని వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కేశెట్టి కార్తీక్ అన్నారు.

**ఎలిగేడు, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం యువతీ యువకులు ఆదివారం హైదరాబాదులోని మొయినాబాద్ రిసార్ట్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆటపాటలతో పిల్లలతో గడిపి ఆనందాన్ని పంచుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో నవ్వులు, కేరింతలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.వారు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, ఆ ఆనందంలో తామూ భాగస్వాములవుతామని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందస్తు నూతన సంవత్సర వేడుకలు స్నేహభావాన్ని, ఐక్యతను మరింత బలపరిచాయి.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మనహెూరాబాద్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మనహెూరాబాద్ మండల పరిధిలోని పరికిబండ గ్రామంలో ఆదివారం అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కరకాల ఉపేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, సాయిలు, శ్రీరామ్, నర్సింలు, శ్రీశైలం, కుమార్, కృష్ణ నవీన్ గౌడ్, శేఖర్, సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీరాములు రాజు, అశోక్, ఎల్లం, స్వామి, రాజు, కిరణ్, కార్తీక్, భాను, మధు తదితరులు పాల్గొని వేడుకలకు ప్రత్యేకతను తీసుకువచ్చారు.



కొండపాక మండల కేంద్రం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి.




కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ఆమనగల్లు, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై , హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1885 సంవత్సరాల డిసెంబర్ 28న గోకుల్ దాస్ తేజ్ పాల్ సాంస్కృతి కాలేజీలో 72 ప్రతినిధుల సమక్షంలో జాతీయ కాంగ్రెస్ ఏర్పడిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మామయ్య, మండల అధ్యక్షులు జగన్, గుర్రం కేశవులు, శ్రీనివాస్ గౌడ్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి యాట నరసింహ, ఖలీల్, ఖాదర్ ఖాద్రీ, శ్రీశైలం,కరీం, అలీం,ఫరీద్,రఫీ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసన



**ఆమనగల్లు, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన “వీబీ- జీ రామ్ జీ” బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి పేదల పొట్ట కొట్టే విధంగా నిబంధనలు మార్చడం సరికాదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.మనయ్య, జగన్, గుర్రం కేశవులు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, వస్పుల శ్రీశైలం, ఎంగలి ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, ఖలీల్, కరీం, రహీం, శ్రీను,అంబర్ సింగ్,కృష్ణ, మహేష్, నాసర్, రఫీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆమనగల్లు, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973-75 మధ్యకాలంలో ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆమనగల్లు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో బిల్లాకంటి ప్రకాష్ వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఐదు దశాబ్దాల అనంతరం పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అప్పటి తరగతి స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందభాష్పాలతో పూర్వకాలపు స్నేహాన్ని పునరుద్ధరించుకున్నారు. విద్యార్థి దశలో కలసి గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ హర్షాతిరేకంతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా బిల్లాకంటి ప్రకాష్, శ్రీదేవి లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో బండేల రామచంద్రారెడ్డి, లక్ష్మయ్య, కిషన్ లాల్, రామ్ రెడ్డి, సుధాకర్, జూలూరి రమేష్, హనుమంత్ రెడ్డి, అల్లంపల్లి ప్రకాష్, బిల్లాకంటి కిషోర్ లలిత, రాఘవేందర్ మమత, శ్రీకాంత్ రాధిక, హసిని, సాత్విక్, శ్రీ వర్ష, అభినయ్, శ్రీహస్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించాలి





**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**





**ఆమనగల్లు, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం కల్వకుంట కవిత “జాగృతి జనం బాటలో “భాగంగా ఆమె ఆదివారం ఆమనగల్లులో పర్యటించారు. ఆ మనగల్లు మున్సిపాలిటీ గుర్రం గుట్ట కాలనీ కేంద్రంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను స్థానిక మహిళలు, స్థానికులతో కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డంపింగ్ యార్డ్ ను సందర్శించి కాలనీవాసుల సమస్యలు తొలగించాలని ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ కదా! చెత్త శాఖకు మంత్రి ముఖ్యమంత్రే కదా! కాలనీ డంపింగ్ యార్డ్ సమస్యను చెత్త శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, గణేష్, మహేష్, యాదయ్య, శ్రీను,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను అవమానిస్తున్న బీజేపీ ప్రభుత్వం

**- బీజేపీ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**
**- పిసిసి కార్యవర్గ సభ్యులు - శ్రీనివాస్ గౌడ్**



**కద్తాల్, డిసెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బీజేపీ కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత్ భారత్ రామ్ జీ పేరుగా మార్చాడాని, అలాగే చట్టంలోని పేదల హక్కులకు భంగం కలిగించే కొన్ని అంశాలను మార్పు చేయాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు దీనికి నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్ మరియు పట్టణ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేది కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు అందించిన చారిత్రక సంక్షేమ పథకమని అన్నారు. కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఈ చట్టాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును చట్టం నుంచి తొలగించడం అనేది గాంధీజీ ఆశయాలను అవమానించడమే కాకుండా పేదల హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో నిధులు తగ్గించడం, నిబంధనలు మార్చడం ద్వారా కూలీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి ఈ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, జిల్లా నాయకులు బిక్యా నాయక్, సర్పంచ్ బిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ విష్ణు, నాయకులు బ్రహ్మచారి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, చెందోజి, యాదయ్య, జాంగిర్ బాబా, శంకర్, రామకృష్ణ, శ్రీను, బిక్కు నాయక్, సత్యం, కృష్ణ, పత్య నాయక్, చెన్నయ్య, లకుపతి నాయక్, మంకీ మహేష్, రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల యూత్ అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, రాజేందర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, మహేష్, రవి, లక్ష్మణ్, నరేష్, సత్తయ్య, జంగయ్య, మరియు నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి: కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ,డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల నూతన భవనాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు తరగతి గదులు, కేజీబీవీ ప్రహరీ గోడను కూడా ప్రారంభించారు.

గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్య, భద్రమైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఇది మరో కీలక అడుగు. బాలికల విద్యే సమాజ ప్రగతికి పునాది అనే దృఢ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉప్పునుంతల, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉప్పునుంతల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం స్నేహబావ వాతావరణంలో ఆనందోత్సాహాలతో సాగింది.తమకు విద్యాబోధన చేసిన గురువులను పూర్వ విద్యార్థులు జలాభిషేకం చేసి పాదాభివందనాలు చేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హన్మంత్ రెడ్డి, అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్, రవీందర్ రెడ్డి, రవి శంకర్, శేఖర్, శ్రీనివాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కాశన్న, రమేష్ జూనియర్ అసిస్టెంట్ విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందించారు.విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలోని అనుభవాలను గుర్తుచేసుకుంటూ గురువుల పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలపరిచిన ఈ సమ్మేళనం హర్షాతిరేక వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో సాయిరాం, నాగరాజు, మహేష్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, నరేశ్, సాయిబాబు, శ్రీశైలం, తిరుపతి, వెంకటేష్, నిరంజన్, శ్రీను, శివ, శేఖర్, తేజశ్విని, చంద్రకళ, భారతమ్మ, శివలీల, జయ, శ్రీవాణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో పత్రీజీ ధ్యాన మహాయాగం..








**-పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ధ్యానులు**

**కడ్తాల్, డిసెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** మనుషులో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశంలో తెలిపారు. మొదటిదైన మూలధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు. రెండవది స్వాధిష్టానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని, మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని, నాలుగోదైన అనాహతచక్రంలో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటారని, ఐదవదైన విశుద్ద చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని, ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహాస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని, ఏదైన కాని, ఉంటే ఉండని, పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని, వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు .మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని, మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు. ఆత్మ, చైతన్యం మాత్రమే నిత్యం అని స్పష్టం చేసారు.

**ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది**
**- డాక్టర్ యుగందర్**

ప్రాచీన కాలం నుంచి ఆనాపానసతి ఉందని, వేదాల్లో, ఉపనిషత్తులో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేందర్ తెలిపారు. అదేవిధంగా గౌతమి బుద్ధుడు , ఓషో లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు. మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని, కళ్ళు మూసుకుంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు. శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు. ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే ఆలానే గమనించాలని సూచించారు .ఉచ్చ్వాస నిచ్చ్వాస లో నిచ్చ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్చ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు. ఈ స్థితి లో శ్వాస శక్తి లాగా మారుతుందని, ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యంలోకి వెళుతుందని చెప్పారు. ఈ సమయంలో మన ఆలోచనలు, మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని, పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదానిని నిర్వాణ అంటారని తెలిపారు



.అనాపానసతిని వేదాల్లో ప్రాణప్రాణి స్మృతి అంటారని వెల్లడించారు. ధ్యాస అతి ముఖ్యమైనదని, దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు. ధ్యాన శ్వాస, ధ్యాస, ధారణ, ధ్యానంతో ధ్యాన స్థితిలోకి వెళుతామని, ధ్యానస్థితి అంటే ఆత్మస్థితి అని, ఈ స్థితిని అనుభవించాలంటే 8 పద్దతులను ఆచరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు ప్రదర్శిస్తున్న రూరల్ మాస్టర్ల ఏవీలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సన్యాసిరావు ఏవీ ధ్యానులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ తాను ట్రైన్ లో షిరిడి వెళుతుండగా చదివిన పుస్తకం తన జీవితాన్నే మార్చివేసిందని చెప్పారు. ధ్యాన మార్గంలోకి రాకముందు చనిపోదామనుకున్న తాను ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత తన జీవితం ఎంతో ఆనందదాయకంగా మారిందని చెప్పారు. అయితే తమది మత్స్యకారుల గ్రామమని, అక్కడ మగవాళ్లు విపరీతంగా మద్యం తాగి ఆడవాళ్లను హింసించేవారని, దీంతో తన గ్రామస్తుల్లో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామంలో తన ఇంటిముందే ధ్యాన మందిరాన్ని నిర్మించి ధ్యాన ప్రచారం మొదలుపెట్టానని చెప్పారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన భయపడకుండా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నానని తెలిపారు. పూడిమడక గ్రామాన్ని ప్రతి పిరమిడ్ మాస్టర్ సందర్శించాలని ఆహ్వానించారు పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే వెలుగు" అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత, సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూమెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ సృజన, సీనియర్ మాస్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీ తత్వం, ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు. స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం, ఒర్పు, మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు. మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని, స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు. మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు. సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పోలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు. ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసుకుంటామని చెప్పారు. సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరిగుతూ ధ్యానం, శాకాహరం ప్రచారం చేయగల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.

# సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో పర్యటించిన కవిత
-కడ్తాల్ మండలం సలార్ పూర్ గ్రామంలో బస చేసిన కవిత
- ఆమనగల్లు మున్సిపాలిటీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న కవిత
- జంగారెడ్డిపల్లిలో ట్రిబుల్ ఆర్ భూబాధితులతో సమావేశం



**కడ్తాల్ / ఆమనగల్లు, డిసెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :** సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్, అమనగల్ మండలాల్లో ఆమె పర్యటించారు. సలార్ పూర్ గ్రామంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జాగృతి జనంబాట చేపట్టామన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2500, పెన్షండ్ల పెంపు ఏమయ్యావని ప్రశ్నించారు. అమనగల్ పట్టణంలో డంపింగ్ యార్డను పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డును తరలించాలని కవిత డిమాండ్ చేశారు. అదే విదంగా జంగారెడ్డిపల్లి గ్రామంలో ట్రిబుల్ ఆర్ బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలు ఆమెతో వివరించారు. రైతుల పక్షాన జాగృతి పోరాటం సాగిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వైశ్య భవన్‌లో భక్తిశ్రద్ధలతో గీతా-లలిత సహస్ర పారాయణం





**కరీంనగర్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ గాంధీ రోడ్‌లోని వైశ్య భవన్ వేదికగా ఆదివారం గీత భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీ భగవద్గీతా పారాయణం, శ్రీ లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో దాదాపు 1500 మంది భక్తులు గీతలోని 18 అధ్యాయాలు, 701 శ్లోకాలను సామూహికంగా పారాయణం చేశారు. సాయంత్రం లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం భక్తి పూర్వకంగా సాగింది.పాల్గొన్న భక్తులకు గీతా గ్రంథం, 300 పేజీల లలిత సహస్ర నామ స్తోత్ర గ్రంథం తాత్పర్యంతో ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి సంబంధించిన మల్టీకలర్ సిల్క్ కండువాలను అందజేశారు. ఉదయం ఉపాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి అల్పాహారం భక్తులకు వితరణ చేశారు.బండ సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో స్వామీజీలు శ్రీ విష్ణు సేవానందగిరి స్వామి, శ్రీ సంపూర్ణనందగిరి స్వామి (హైదరాబాద్), పరబ్రహ్మానందగిరి స్వామి, చిదానందగిరి స్వామి, సానకాశనానందగిరి స్వామి, సత్యానంద స్వామి, నమిలికొండ రమణాచార్యులు, భక్త రాజేశం పాల్గొని ధార్మిక-ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.కార్యక్రమ నిర్వహణలో కమిటీ సభ్యులు కొమురవెల్లి వెంకటేశం, రాచమళ్ళ ఆంజనేయులు, గుండ రాధకిషన్, చిట్టీమల్ల దామోదర్, కాసం సుదర్శన్, తోడుపునూరి దశరథం, అల్లే చిన్న వెంకటయ్య, గంగిశెట్టి సత్యనారాయణ, ఉప్పల రామేశం భక్తులకు సౌకర్యాలు కల్పించారు.గీత మందిర ప్రధాన అర్చకులు చల్లూరి విష్ణుమూర్తి, మల్లికార్జున శాస్త్రి, చల్లూరి రంజిత్ శర్మలు వేదికపై ఏర్పాటు చేసిన వివిధ దేవత ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించారు. స్వామీజీలకు వస్త్రాలు, దక్షిణతో ఘనంగా సత్కారం చేశారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**అమరవాది లక్ష్మీనారాయణ గుప్త**



**ఎల్బీనగర్ ,డిసెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్త అన్నారు. బాలాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో లక్ష్మి కన్వెన్షన్ కర్మన్ ఘాట్ లో ఏర్పాటు చేసిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ -2026 ను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణగుప్త ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్యవైశ్య మహాసభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్త రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గందె సురేష్ గుప్త సెక్రెటరి కిరణ్ కుమార్ గుప్త రాజకీయకమిటి చైర్మెన్ కొత్తరవి గుప్త సేవాదళ్ అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్త ,బాలపూర్ మండల
ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీదర్ గుప్త , కోశాధికారి ఆకుల బాలజంగయ్య గుప్త , యువజన సంఘం అధ్యక్షులు బొగ్గారపు ఆంజనేయులు గుప్త
మరియు కార్యవర్గం మీర్పేట్ అధ్యక్షులు మంచెన ప్రేమకుమార్ గుప్త , బడంగ్ పేట్ అధ్యక్షులు తొనుపు నూరి శ్రీనివాస్ గుప్త , నాదర్‌గుల్ అధ్యక్షులు జల్పల్లి కార్యవర్గ సభ్యులు మరియు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హుజురాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** :దేశానికి స్వాతంత్ర్యం అందించి, ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో, శాలపల్లిలో పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, అదే స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి విషయంలో దేశంలోనే తెలంగాణ రైజింగ్ పేరుతో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు. గత రెండేళ్లుగా పార్టీ, ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు.

# గాదే ఇన్నయ్యను విడుదల చేయాలని డిమాండ్



**అమ్రాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ఉద్యమకారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాదే ఇన్నయ్యను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని ఖండించారు. గాదే ఇన్నయ్య తెలంగాణ ఉద్యమకారుల స్వతంత్ర సమరయోధుడని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులకు సర్టిఫికెట్లు అందజేసి, అనేక ప్రజా ఉద్యమాలు, సామాజిక పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. జఫర్‌గడ్డ మండలంలో అనాథ ఆశ్రమ హాస్టల్ స్థాపించి తల్లిదండ్రులు లేని పిల్లలకు విద్య అందిస్తూ సేవ చేస్తున్నారని తెలిపారు.ఇన్నయ్య టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని, వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేగా పోటీ చేసి, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం ఉద్యమాలు చేసినారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయమని, వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఉద్యమకారుల తరపున డిమాండ్ చేశారు.

# అచ్చంపేటలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**అచ్చంపేట, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141వ సంవత్సరం సందర్భంగా అంబేద్కర్ ప్రజా భవన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, మల్లికార్జున, సంతోష్, వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.స్వాతి




**సైదాపూర్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలానికి కొత్త ఎస్సైగా కే. స్వాతి బాధ్యతలు స్వీకరించారు. ఆమె బాధ్యతలు చేపట్టడంతో పోలీస్ శాఖలో కొత్త ఉత్సాహం నెలకొంది.శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన కర్తవ్యమని, అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి సహనం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్వాతి తెలిపారు. మహిళలు, యువత భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి గ్రామానికి పోలీస్ సేవలు చేరేలా స్నేహపూర్వక విధానంలో పని చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు నిస్సంకోచంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని, వారి సమస్యలకు వెంటనే స్పందిస్తామని ఆమె స్పష్టం చేశారు. స్వాతి బాధ్యతలు చేపట్టడంతో సైదాపూర్ ప్రజలకు భద్రతలో కొత్త ఆశాకిరణం కనిపిస్తోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గాంధీ పేరును తొలగించడంపై నిరసన



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దుబ్బపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన గాంధీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని, గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో చర్లభుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, చామనపల్లి సర్పంచ్ బోగోని ఐలయ్య, ఫకీర్‌పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్, ఉపసర్పంచులు అలువాల శ్రీకాంత్, బరిమద్దుల మధు, నాయకులు జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, గాదె శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత, విజయలక్ష్మి, ప్రశాంత్, అనితతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**హుస్నాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో నాయకులు జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసిన కాంగ్రెస్ పార్టీని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని ఖండించారు.కార్యక్రమంలో డిసిసి ప్రతినిధి చిత్తారి రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని రజిత, జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, దండి లక్ష్మి, మిర్జాపూర్ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనె సోలోమన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్



**పెద్దపల్లి, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసినప్పటికీ తమకు గుర్తింపు రాలేదని ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకుడు గోనె సోలోమన్ రాజుకు ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా, పాస్టర్లలో మరికొందరికి వివిధ కార్పొరేషన్‌లలో వైస్‌చైర్మన్‌లు, డైరెక్టర్లు వంటి పదవులు ఇవ్వాలని కోరారు ఈ డిమాండ్‌ను తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ పెద్దపల్లి (జేఏసీ) నాయకులు ఉంచారు. ఇందులో అధ్యక్షుడు కే.ఎం. లూకస్, ప్రధాన కార్యదర్శి ఈ. కిస్టడస్, కోశాధికారి ఎం. దివాకర్, ఉపాధ్యక్షులు పీ. రవి, జాయింట్ సెక్రటరీ జీ. మధు, సభ్యులు జీ. కమలాకర్, జీ. ప్రసాద్, జీ. సురేష్, ఎం. సురేష్‌బాబు, వీ. డానియల్, బీ. ప్రభాకర్, డీ. ప్రేమ్‌కుమార్, కే. నరోత్తమ్‌రెడ్డి, సీహెచ్. సామ్‌సన్, సలహాదారులు యూ. సుధాకర్, టీ. జయరాజ్, వీ. డేవిడ్, ఏ. కరుపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజమ్ డేవిడ్, బీ. ఈలీయా తదితరులు పాల్గొని తమ డిమాండ్లను వ్యక్తం చేశారు

# మన్ కీ బాత్ వీక్షణ



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రధాని నరేంద్ర మోడీ 129వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఈరోజు బొమ్మకల్‌లో బీజేపీ నాయకులు వీక్షించారు. 118వ బూత్ అధ్యక్షుడు పెద్ది లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి, జిల్లా నాయకులు కాల్వ రామచంద్రం, గాలిపల్లి నారాయణ, మేకల వెంకటేశ్, లోకేష్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం –



**అమ్రాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** అమ్రాబాద్ మండలం తెలుగు పల్లి, కలుములోని పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు కలిసి జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ అధ్యక్షులు రాసుమొళ్ళ నాగార్జున్, గోరటి నిరంజన్, మండల అధ్యక్షుడు హరినారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాసుమొళ్ళ వెంకటయ్య ముదిరాజ్, స్థానిక డిప్యూటీ సర్పంచ్ రాసుమొళ్ళ శివలీల విష్ణు, అమ్రాబాద్ గ్రామపంచాయతీ డిప్యూటీ సర్పంచ్ రాజారామ్ గౌడ్, ఎఫ్‌సిఎస్ అధ్యక్షుడు రాసుమొళ్ళ లింగమయ్య, మాజీ ఎంపీటీసీ అనుపటి వెంకటయ్య ముదిరాజ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, బూత్ అధ్యక్షుడు దొంతి మల్లయ్యతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉత్సాహంగా, ఐక్యతతో సాగింది.

# మన్ కీ బాత్ వీక్షణ



**కరీంనగర్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినెల ఆఖరి ఆదివారం దేశ ప్రజలకు అందించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఈరోజు ఆరుట్ల గ్రామంలో వీక్షించారు.బీజేపీ మంచాల మండల అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో 84వ బూత్‌లో తంగడి పల్లి నరేందర్ గౌడ్ నివాసంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మోహన్ రెడ్డి, దూస రమేష్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగింపు




**కరీంనగర్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను యథావిధిగా సోమవారం నుంచి కొనసాగించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటించారు. ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా సమర్పించి పరిష్కారం పొందాలని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ఉపాధి హామీపై నిరసన



**హుస్నాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం జరిగింది. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజి రాంజీ పేరును చేర్చడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ, 2005లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి చట్టబద్ధత కల్పించి, 2006 నుంచి అమలు చేసినట్లు గుర్తుచేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలనకు, పట్టణ వలసలు తగ్గించడానికి ఈ పథకం కీలకమైందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఈ పథకానికి గాంధీ పేరు తొలగించి, "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్" పేరుతో మార్పులు చేస్తూ గ్రామ స్వరాజ్యాన్ని దెబ్బతీస్తోందని ఆయన విమర్శించారు. గాంధీ పేరును కొనసాగిస్తూ, 60:40 నిధుల విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు, డిసిసి ప్రతినిధి చిత్తారి రవీందర్, గుగ్రాల లింగారెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, వల్లపు రాజు, నాయిని రజిత, దండి లక్ష్మి, వి.వి. రమణ, కేశవేని రమేష్, భూక్య రమేష్ నాయక్, వేల్పుల సంపత్, బెజ్జంకి బాబు, బూరుగు కిష్ట స్వామి, మాజీ కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం





**చెంజర్ల -జమ్మికుంట జగిత్యాల, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాని నరేంద్ర మోదీ 129వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని చెంజర్ల, జమ్మికుంట, జగిత్యాలలో బీజేపీ నాయకులు వీక్షించారు. చెంజర్ల గ్రామం మానకొండూర్ మండల బీజేపీ మండల అధ్యక్షుడు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుడు బోల్ల శ్రీరాములు నివాసంలో కార్యక్రమం జరిగింది. ఇందులో లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, శంషాబాద్ ఉప సర్పంచ్ డోల్ల సతీష్, వంగళ ఆంజనేయులు, వృషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, మార్కొండ రమేష్ పటేల్, బోల్ల రఘు, దొంగల శ్రీధర్, ఆదిమూలం శ్రీనివాస్, మంద శ్రీనివాస్, సింగిరెడ్డి రమణారెడ్డి, క్కర్ను శ్రీనివాస్, బోల్ల సత్యనారాయణ, ఆకుల సంపత్, కొంటూా సంపత్, కొత్త శ్రీనివాస్, వరికోలు సంతోష్, జంపయ్య తదితరులు



పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణం: జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, ఆకుల తిరుపతి ఇంట్లో కార్యక్రమం జరిగింది. ఇందులో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, వలిగే సాంబరావు, దొంతుల రాజ్ కుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్, అబ్బిడి తిరుపతి రెడ్డి, బచ్చు శివ, బూరుగుపల్లి రాము, వేముల జగన్ , పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల పోచయ్య, మాద్యరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణం: బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ నివాసంలో కార్యక్రమం జరిగింది. ఇందులో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, కొప్పు భాస్కర్, జున్ను సంతోష్, ఇట్యాల రాము, కోశాధికారి మరిపెల్లి సాగర్, నారాయణ, భారతపులింగారెడ్డి, దూరిశెట్టి రమణ, మామిడాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం మూడు ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోదీ సందేశాన్ని వీక్షించారు. ం

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎదుళ్ల శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్యదర్శులుగా బూడిద మహేందర్, జైకర్ బాబు, కోశాధికారిగా రమాకాంత్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ గతంలో చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని పూర్వ వైభవంతో కొనసాగిస్తూ, గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. మాదిగ జాగృతి సంఘాన్ని గ్రామ గ్రామానికి విస్తరించి, బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులను సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్ల డిమాండ్

**- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**




**రామగుండం, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఉపాధి కల్పించకపోయినా అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్న తమపై కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్ పరిధిలో 45 వేల ఆటోలకు పర్మిట్లు ఇచ్చి అవినీతికి, బ్రోకర్ల దందాకు అవకాశం కల్పించిందని ఆరోపించారు. అర్హులకే పర్మిట్లు ఇవ్వాలని, లేకపోతే ఆర్టీవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. హైదర్‌గూడా ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, ఉపాధ్యక్షుడు ఎస్కే దస్తగిరి, ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు జీవన భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు గడిచినా నెరవేర్చలేదని విమర్శించారు. మహిళలకు ఆర్టీసీ ఫ్రీ అమలు చేయడంతో ఆటోల్లో ప్రయాణం తగ్గి, డ్రైవర్లు ఉపాధి కోల్పోయి అప్పుల పాలై వందకు పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, అసెంబ్లీ సమావేశాల్లోనే ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, 12 వేల రూపాయల హామీలను నెరవేర్చాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# కొత్త సర్పంచ్ లచ్చినర్సు సన్మానం



**గన్నేరువరం, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గన్నేరువరం గ్రామానికి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన లచ్చినర్సును ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో పాటు వార్డ్ సభ్యులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వప్నం సుధాకర్, మీసాల ప్రభాకర్, గూడేళ్ల ఆంజనేయులు, టిఆర్ఎస్ నాయకులు విక్రం రెడ్డి, గూడూరు సురేష్, గొల్లపల్లి రవి, సమ్మెట అనిల్, తాడూరి వంశీకృష్ణ రెడ్డి, బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, మునిగంటి మల్లయ్య, రామంచా ఈదయ్య, ఘర్షకుర్తి లక్ష్మణ్, అంగారు మల్లయ్య, బొడ్డు బాలయ్య, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు హాజరై కొత్త సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# గురువులపై గొప్ప బాధ్యత ఉందని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ




**నిజామాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

స్టేట్టీ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఆ నిర్మాణానికి గురువులే పునాది అని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపై గొప్ప బాధ్యత ఉందని, విద్యార్థుల ప్రవర్తన, నైతిక విలువలు, క్రమశిక్షణలను తీర్చిదిద్దుతూ వారిని మంచి పౌరులుగా తయారు చేయడం గురువుల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ఎస్. ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లాల్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేశ్వర్, యాదగిరి, సాయి తేజ, కృష్ణ విజయ సారధి, రత్నాకర్, సురేష్ కుమార్, గోలి ప్రకాష్, శ్రీనివాస్ కిషన్, గణేష్ భూపతి రాజు, అబ్బాయా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు కొనసాగింపు





**పెద్దపల్లి, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత్ స్కౌట్స్ & గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు రెండవ రోజు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 27 నుంచి 29 వరకు జరిగే ఈ శిక్షణ శిబిరంలో ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈరోజు రామగుండం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్కౌట్ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎస్. జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్ ప్రమోదిని, అమరజ్యోతి, శ్రీరామ విద్యానికేతన్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్, విశ్వభారతి స్కూల్, గాయత్రి హైస్కూల్ పెద్దపల్లి, కేజీబీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి, సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుండి వచ్చిన 76 మంది గైడ్స్, 11 మంది గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు. శిశుమందిర్ హెడ్‌మాస్టర్ శ్రీధర్ రాజు, రఘుసింగ్‌తో పాటు పలువురు విద్యా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

# బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



**హుజురాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి సింథటిక్ స్టేడియం కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరున్నర కోట్లు మంజూరు చేయడం పట్ల బీజేపీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక నాయకులు మాట్లాడుతూ, జమ్మికుంటలో క్రీడా సదుపాయాలు అభివృద్ధి చెందడానికి ఇది కీలకంగా మారుతుందని, యువతకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

# గౌడ్ సంఘం సర్పంచుల సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గౌడ కులస్తులు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులుగా గెలవడం సంతోషకరమని రాంపూర్ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.మానకొండూరు మండలంలోని వెగురుపల్లి గ్రామ సర్పంచిగా గెలిచిన పడాల సత్యనారాయణ గౌడ్ను సంఘం అధ్యక్షుడు బత్తిని కన్నయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బత్తిని రాజు గౌడ్, రాజన్న గౌడ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరశురాములు గౌడ్, సంపత్ గౌడ్, నాగన్న గౌడ్, కృష్ణ గౌడ్, మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనకయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, తిరుపతి గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా పడాల సతీష్ గౌడ్ను కూడా ఘనంగా సన్మానం చేశారు.

# టిఆర్ఎస్‌కు భారీ షాక్ బిజెపిలో చేరిక



**వేములవాడ, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: వేములవాడ రూరల్ మండలంలో టిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బ తగిలింది. చెక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు, సర్పంచ్‌గా పోటీ చేసిన గీస ఎల్లయ్య యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమం బీజేపీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు, రూరల్ మండల ఇన్‌చార్జ్ బండ మల్లేశం, సీనియర్ నాయకుడు గోపు బాలరాజు హాజరై ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, చెక్కపల్లి ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, వనపర్తి పరశు రాం, ఉపాధ్యక్షుడు లింగంపల్లి కుంటయ్య, చెక్కపల్లి బూత్ అధ్యక్షుడు చొప్పరి కరుణాకర్, కొండవీణ ప్రశాంత్, సీనియర్ నాయకులు మల్యాల రాజు గౌడ్, అడ్డిక సంతోష్ రెడ్డి, సంటి మహేష్, మోగులోజి సత్యం, అన్నం నరసయ్య, రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ చేరికతో వేములవాడలో బీజేపీ శక్తి మరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు

# మండల పూజను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

**ప్యాపిలి డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శనివారం 39వ మహా మండల పూజోత్సవాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు, భక్తబృందానికి, మాలాధారులందరికీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ తరపున పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ప్యాపిలి మండల అధ్యక్షులు, గురుస్వామి పల్లె. సుధాకర్ నాయుడు పేర్కొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి



**దుండిగల్,డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిషోర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ సర్జరీ, స్త్రీల విభాగం, పిల్లల విభాగం, కంటి సమస్యలు, కంటి ఆపరేషన్, ఉచిత జనరల్ మెడిసిన్, బీపీ, షుగర్ టెస్టులు, రక్తపరీక్షలు, గుండె ఆపరేషన్ వంటి సమస్యలకు ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జలుబు దగ్గు ఉంటే మాస్కులు ధరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, శశికుమార్, విశ్వనాథ్, దొంతి మహేష్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల బకాయిలు విడుదల చేయాలని బీఎస్పీ డిమాండ్



**హుస్నాబాద్, డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
2019-2024 మధ్య పదవిలో ఉన్న మాజీ సర్పంచులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్లు, పారిశుద్ధ పనులు, పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు, త్రాగునీటి పంపుసెట్ల పనులు తమ సొంత డబ్బులతో నిర్వహించారని బీఎస్పీ పార్టీ నాయకులు తెలిపారు. 2020-21లో కరోనా కారణంగా రెండు సంవత్సరాలపాటు బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 90% సర్పంచులకు సుమారు 530 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. భూముల తనాఖ, కుటుంబ ఆభరణాలు కుదవ పెట్టి పనులు చేసిన పరిస్థితి ఉందని, అప్పుల బాధతో కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు, రేపో, మాపో విడుదల చేసే పరిస్థితులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాత సర్పంచుల బకాయిలను విడుదల చేసి వారిని ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పార్టీ నాయకులు వెలుపుల రాజు, విక్రమ్, పర్షయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా గుర్తింపు పొందిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 279వ డివిజన్ రోడమేస్త్రి నగర్ శ్రీరాం నగర్ బస్టాప్ వద్ద శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని, మహనీయుల సంకల్పంతో ఏర్పడి స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో ఎనలేని పాత్ర పోషించిందని పేర్కొన్నారు.జాతీయ ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ కుట్రను ఆయన



తీవ్రంగా ఖండించారు. అధికారం ఉందని దుర్మార్గమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రతి భారతీయుని గౌరవాన్ని దెబ్బతీసేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టడుగు పేద ప్రజలకు ఉపశమనం కలిగించిన కాంగ్రెస్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని విమర్శించారు.నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు పెట్టడం ప్రజల దృష్టి మళ్లించే కుట్ర అని ఆయన అన్నారు. ప్రజావ్యతిరేక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతోందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, పందిరి రావు, ఎండి. లయక్, అరుణ్, అజయ్, గఫ్ఫార్, మహేష్, లక్ష్మీ, కామేష్, రహీమ్, అహ్మద్, విశాల్, రమేష్, శశికళ, సరస్వతి, రాణి, రమేష్, రామచందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ లైసెన్స్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన వ్యవసాయ శాఖ సంచాలకులు బి వేణుగోపాల్



**నల్లగొండ ,డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయాలు జరిపినందుకు గాను మర్రిగూడలోని "మన గ్రోమోర్ సెంటర్" ఫెర్టిలైజర్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ మునుగోడు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు డీలర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ద్వారా స్లాట్ బుక్ చేసుకొనని రైతులకు నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయించినట్లు గుర్తించడం జరిగిందని, ఏ డి ఏ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ నెల 24న మర్రిగూడా మన గ్రోమర్ డీలర్ 19.98 మెట్రిక్ టన్నుల (444 బస్తాలు) యూరియాను పొందడం జరిగిందని, దానిని ఈ నెల 25 ,26 తేదీలలో అనధికారికంగా స్లాట్ బుక్ చేసుకోనని రైతులకు విక్రయించారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యూరియా కై ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతులు ఈ నెల 27 న ఎరువుల దుకాణానికి రాగా, అక్కడ స్టాక్ లేకపోవడంతో మండల కేంద్రంలో తీవ్ర గందరగోళం నెలకొందని, దీనిని దృష్టిలో ఉంచుకొని 'ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్-1985' లోని క్లాజ్ 31 ప్రకారం, సదరు డీలర్ లైసెన్స్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో ఏ డి ఏ పేర్కొన్నారు. ఎరువుల విషయంలో నిబంధనలు అతిక్రమించే ఏ ఎరువుల డీలర్ పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మౌలిక వసతుల కల్పన కృషి చేస్తా

### -బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బహదురుపల్లి వార్డ్ నెంబర్ 14లో జివిఆర్ విల్లాస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు.జివిఆర్ విల్లాస్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను సంఘం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జివిఆర్ విల్లాస్ ప్రాంత సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఫిషరీస్ కోరేటివ్ చైర్మన్ మన్నే రాజు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మా రావు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మైసిగారి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, శ్యామ్ నాయికోటి, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకలు


ఆదర్శ దివ్యంగుల జంటలను సన్మానిస్తున్న నిర్మలా రెడ్డి


మహిళా దివ్యంగులను సన్మానిస్తున్న నిర్మలా రెడ్డి...




**బోడుప్పల్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆదివారం బోడుప్పల్ ఎస్ఎస్ఎస్ ఉద్యానవనంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకలు విశిష్టంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూర శ్రీశైలం యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చింతల నిర్మల రెడ్డి చేతుల మీదుగా ఆదర్శ దివ్యాంగుల జంటలకు పురస్కారాలు, వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సమస్యలు నేరుగా తనకు చెప్పవచ్చని, పింఛన్లు మరియు రాజకీయ రిజర్వేషన్ అంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ను కలుస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి త్వరిత పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర కమిటీలో చైర్మన్ పదవి వచ్చే అవకాశం ఉందని, అందరి ఆశీస్సులు కోరుకుంటున్నానని అన్నారు. ఎస్ఎస్ఎస్ ఉద్యానవనం నిర్వాహకుడు తోటకూర శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఉద్యానవనం ప్రారంభమై పదమూడు సంవత్సరాలుగా నిరుపేదలకు, దివ్యాంగులకు తక్కువ ధరలో అందిస్తున్నానని, ఇకపై దివ్యాంగులు ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ఉద్యానవనాన్ని ఉచితంగా ఇస్తానని తెలిపారు. టీవీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ మాట్లాడుతూ దివ్యాంగులు అంటే దివ్యదృష్టి కలవారని, విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన వారిని విభిన్న ప్రతిభావంతులు అంటారని, బోడుప్పల్‌లో ట్రస్ట్ చైర్మన్ తమ్మాన్ ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.
బోడుప్పల్ వికలాంగుల సంఘం అధ్యక్షుడు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దేవుడు ఒక ప్రత్యేక ప్రతిభ ఇస్తాడని, దాన్ని ఎలా వినియోగించుకుంటామన్నది ముఖ్యం అని అన్నారు. సంఘ నాయకుడు తుక్కోజీ అమరేందర్ మాట్లాడుతూ దివ్యాంగులు తలచుకుంటే సకాలంగులు చేయగలరని నిరూపించారని, బోడుప్పల్‌లో పది మంది దివ్యాంగులు కలిసి స్వయం కృషితో ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకొని ఎవరి మీద ఆధారపడకుండా జీవిస్తున్నామని గర్వంగా తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల మౌనిక రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీశైలం, టీవీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ, రాష్ట్ర నాయకులు చిప్పల శ్రీధర్, తుక్కోజీ అమరేందర్, గుడ్‌వే ఫౌండేషన్ అధ్యక్షురాలు మంగమ్మ, అధ్యక్షుడు షణ్ముఖ్ రావు, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు వినయ్, తిరుపతి రెడ్డి, ముగా రమేష్, బాలు, పరమేష్, పెద్ద బాలు, సునీల్, సంతోష్ కుమార్, అజీజ్, గంగమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి సాహితీ కళావేదిక ద్వారా 'ఖాళీ కుర్చీ' పుస్తక ఆవిష్కరణ విజయవంతం



**వనపర్తి,డిసెంబర్ 28( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
వనపర్తి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం గంగవరం రామకృష్ణారెడ్డి రచించిన 'ఖాళీ కుర్చీ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి సాహితీ కళావేదిక సభ్యులు, సాహిత్యాభిమానులు, రచయిత మిత్రబృందానికి సాహితీ కళావేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఖాళీ కుర్చీ' కవితా సంపుటి సమాజానికి ఆలోచనాత్మక సందేశాన్ని అందిస్తుందని పేర్కొంటూ, ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. పుస్తక ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలని పలుస శంకర్ గౌడ్ అన్నారు.

# జరుపులతండాలో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం



**మాడుగుల, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని జరుపులతండా గ్రామపంచాయతీలో ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ జరుపుల కమ్లి లక్య నాయక్ ఆధ్వర్యంలో మంగ్తతండా నుండి ఆర్కపల్లి కోళ్ళ ఫారం వరకు రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చురుకుగా పాల్గొని సహకరించారు. ఈ సందర్భంలో ఉప సర్పంచ్ జీనీ, రాజు, రేఖ్య, కుమార్ (నాలుగో వార్డ్), బాలు, జగన్, బద్య, లోక్య, మేరావత్ రాజు, నేనావత్ రాజు తదితరులు హాజరై గ్రామాభివృద్ధి పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లింగాల, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లింగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ, 1885లో పుట్టిన కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది అని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి మహానుభావుల త్యాగాలపై ఈ పార్టీ నిలబడిందని తెలిపారు. దేశంలో ఐఐటీలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, బ్యాంకుల జాతీయీకరణ, సమాచార హక్కు చట్టం , ఉపాధి హామీ పథకం వంటి అనేక పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని వివరించారు. పేదల సంక్షేమం, దళితులు గిరిజనుల హక్కుల పరిరక్షణ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, పేద మధ్యతరగతి ఇళ్లకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గృహనిర్మాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ, బుడ్డయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు రాజు, పట్టణ వార్డు సభ్యులు సత్రం రాజు, వెంకటేష్ నాయక్, రాజల్ యాదవ్, కురువ శ్రీశైలం, పూజారి భాస్కర్, రవి, కావేటి తరుణ్, రాజేష్, బిట్టు, నందిని, నాగయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఉప్పునుంతల, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారి కుంట తండాలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141 ఏళ్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మంగమ్మ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ చరిత్రను స్మరించుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. ఈ వేడుకలో వార్డ్ మెంబర్లు బుజ్జి భీముడు, ముడవత్ సాలి, ముడవత్ మత్రు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్నావతి కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నేనావత్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రతన్ సింగ్, బిచ్చ, ఇస్లావత్ రమేష్, శ్రీను, గోవింద్, జగన్, రమేష్, పుల్యా, మీ ట్యి, ద స్రు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోవింద్ సింగ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పాలమూరు ఆర్యవైశ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబ్ నగర్ డిసెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా దేవాలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘము శ్రీనివాస కాలనీ పాలమూరు వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అమరవాది రాజనర్సింహ, ప్రధాన కార్యదర్శి సురాపురం శివప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం




**వర్ధన్నపేట, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఆలయ సంప్రదాయబద్ధంగా వేదమంత్రాలతో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం- సంగీత దంపతులు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు ఈగ మల్లేశం కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొండపలకలలో మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ ప్రారంభం




మానకొండూర్,డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొండపలకల ఉన్నత పాఠశాలలో సైకిళ్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మధుసూదనాచారి హాజరై విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. కొండపలకల ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ జి. శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ మాడలత తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, రంగు సంపత్ గౌడ్, శంకరాచారి, అడప రవి, వాసాల భానుచందర్, తుమ్మల భూమేష్, గాజుల రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైకిళు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ, తమ విద్యాభ్యాసానికి ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు





మర్రిగూడ,డిసెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం (డిసెంబర్ 28)న మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు ..ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగభరిత చరిత్రను స్మరించుకున్నారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. నిరుపేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, నూత సర్పంచ్ లు లపంగి నరసింహ, అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్, పదం రవి, జిల్లా అలివేలు కృష్ణయ్య, రాపోలు యాదగిరి, పందుల లక్ష్మమ్మ, సంగీత, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నూతన సర్పంచ్ లకు సన్మానం



శంషాబాద్ , డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
శంషాబాద్ కె.ఎల్.సి.సి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా లో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు సన్మాన సభ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి మరియు ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా గెలిచిన ముచ్చర్ల సుగుణ సంపత్ ను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఆరోగ్య కేంద్ర తనిఖీ

### 3వ వార్డు సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి






మానకొండూర్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రజల ఆందోళనలకు స్పందిస్తూ రెండు ముఖ్యమైన కార్యక్రమాలు జరిగాయి. ఇటీవల గ్రామ ప్రజలు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేసిన విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లింది. దీనిపై కరీంనగర్ జిల్లా డిప్యూటీ డి ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్ ఈరోజు లక్ష్మీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా సిబ్బంది నిర్లక్ష్యంపై మందలిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండేలా కఠిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిప్రసాద్, ఎడ్ల సురేందర్, ఉప్పు రవీందర్, వీర్ల కోటేశ్వర్, పాదం సందీప్, వీర్ల దీలీప్, రవి తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలోని 3వ వార్డు తెనుగుపల్లిలో ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో సమస్యలపై సమీక్ష జరిగింది. పంచాయతీ కార్యదర్శి చవాన్ లాల్, మానకొండూర్ ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ హాజరై ప్రజల సమస్యలను విని పరిష్కార మార్గాలను సూచించారు. వార్డు సభ్యులు వీర్ల కోటేశ్వర్, ఉప్పు శారదా రవీందర్, కారోబార్ సుంక శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామస్తులు ఎడ్ల సురేందర్, అమ్ముల కుమారస్వామి, వీర్ల దిలీప్, వీర్ల తిరుపతి, శ్రీనివాస్, రవి, రంగస్వామి, కాల్వ దనేందర్, మొర్రి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీ నాయకులు

# బీజేపీ పార్టీలో చేరిక



ఇబ్రహింపట్నం డిసెంబర్ 28
నీలగిరి ఎక్స్ ప్రెస్ )
యాచారం మండలం చౌధర్పల్లి గ్రామంలో వివిధ పార్టీల నాయకులు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, చౌధర్పల్లి గ్రామ కాంటెస్టెంట్ సర్పంచ్ నడికుడి కృష్ణ, నాయిని పాండు రంగారెడ్డి, శ్రీనగరం రమేష్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యుడు ఈటల రాజేందర్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి 50 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. చేరిన వారికి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వారిలో కొమ్ము రామకృష్ణ, రమణమ్మ, 3వ వార్డు మెంబర్ కొమ్ము వసంత యాదయ్య, కొమ్ము మల్లయ్య, సువర్ణ, కొమ్ము బుచ్చయ్య, నడికుడి చంద్రయ్య, నీరటి రమేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు కావాలి యాదయ్య, ముక్కెరి రాములు, గోదాసు రాములు, ముక్కెరి శ్రీను, సామ యాదయ్య, సంఘం నర్సింహా, బోధ్రమోని నర్సింహా, బోధ్రమోని రాములు, గోదాసు కృష్ణ, పిడుగు వెంకటయ్య, కొండాపురం నర్సింహా, ముక్కెరి యాదయ్య, శివ, మహేష్, తరుణ్, మోర శివ, రామ్ చరణ్ మరియు ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆంబోజి జగదీశ్ యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, శ్రీనాథ్, చౌధర్పల్లి 8వ వార్డు సభ్యులు కావలి కిరణ్ కుమార్, లకు మల్ల ఆనంద్, సంఘం యాదగిరి, భద్ర మౌని ప్రశాంత్, ముక్కెర ప్రభాకర్, కావాలి మల్లేష్, కొంగరి లింగం, పిడుగు యాదగిరి, పగిల్లా వేణు మరియు బీజేపీ నాయకులు, చౌధర్పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రముఖ ఇస్లామిక్ పండితుడు హాజరత్ అబ్దుల్ వహాబ్ కన్నుమూత

**సంతాపం వ్యక్తం చేసిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి
డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రముఖ ఇస్లాం పండితుడు, జామియా నూర్-ఉల్-హుదా , నెల్లూరుకు చెందిన హాజరత్ ముఫ్తి అబ్దుల్ వహాబ్ సాహెబ్ ఆదివారం మృతి చెందారు. అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతి ఇస్లామియా సమాజానికి తీరని లోటు అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇస్లాం మత, విద్యారంగ సేవలలో విశిష్టమైన సేవలు అందించి, సమాజాభివృద్ధిలో ఉన్నత విలువలతో కూడిన బోధనలతో హజరత్ అబ్దుల్ వహాబ్ పండితునిగా విశిష్టమైన సేవలను అందించారని మంత్రి ఫరూక్ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమందిని క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన శిష్యరికాన్ని తయారుచేసిన అబ్దుల్ వహాబ్ మృతి ముస్లిం సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. హజరత్ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ.. స్వర్గంలో ఉన్నత స్థానం ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## హరిత తెలంగాణకు టిఎస్ఎస్ఓ సంకల్పం



శంషాబాద్,
డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహా వృక్షార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వందలాది మొక్కలు నాటుతూ, పచ్చదనాన్ని పెంపొందించాలనే సంకల్పాన్ని ప్రతిజ్ఞగా స్వీకరించారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద, కాలనీ ప్రాంగణంలో, పాఠశాల కాలేజీలలో కనీసం ఒక మొక్క అయినా నాటాలని పిలుపునిచ్చారు. చెట్లు పెంచడం అనేది భూమాతకు చేస్తున్న సేవ మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు అందిస్తున్న భరోసా అని ఆయన పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించాలంటే ముందుగా మనమే చర్యలు తీసుకోవాలని, యువత ఈ కార్యక్రమాల్లో ముందుండి మార్పుకు మార్గం చూపాలని ఆయన సూచించారు. భవిష్యత్తు తరాలకు హరిత తెలంగాణను అందించాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కీలకమని లక్ష్మీ నివాస్ అన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని వృక్షార్పణ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పచ్చదనాన్ని పెంపొందించే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ వృక్షార్పణం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు హరిత వారసత్వాన్ని అందించే సామూహిక ఉద్యమంగా నిలిచింది.

## బిజినెస్

# ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి మరో కొత్త స్కీమ్..

### న్యూ ఇయర్ వేళ షాకింగ్ ప్రకటన




ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ మరో కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సరికొత్త పథకాన్ని తీసుకొచ్చింది. అదే సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ పేరుతో కొత్త ఎన్ఎఫ్ఓను ప్రారంభించింది. అసలు ఈ ఫండ్ ఏంటి..? ఇన్వెస్టర్లకు లాభాలు ఎలా ఉంటాయి..? అనే విషయాలు ఇందులో తెలుసుకుందాంనిఫ్టీ సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఆధారంగా ఈ ఐసీఐసీఐ ఫండ్ పనితీరు ఉంటుంది. ఆ ఇండెక్స్‌లో ఉండే సూచీల పనితీరు ఆధారంగా ఇన్వెస్టర్లకు రాబడి వస్తుంది. ఈ ఫండ్ ద్వారా వచ్చే డబ్బులను ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెడతారు. దీర్ఘకాలిక మూలధన వృద్ధిని అందించాలనే లక్ష్యంతో ఈ ఫండ్‌ను ఐసీఐసీఐ కొత్తగా తీసుకొచ్చింది.ఆర్థికంగా బలంగా ఉన్న కంపెనీలలో ఈ ఫండ్‌లో వచ్చే డబ్బులను పెట్టుబడి పెట్టనున్నారు. ఇందులో ఇన్వెస్టర్లకు స్థిరమైన రాబడి వస్తుంది. ఈ ఫండ్‌లో పెట్టుబడి పెట్టేవారికి రిస్క్ చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని డబ్బులను వివిధ రంగాల్లోని ప్రముఖ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తారు. దీని వల్ల రిస్క్ అనేది తక్కువని చెప్పవచ్చు.ఈ ఫండ్ పాసివ్ ఇన్వెస్టింగ్ పద్దతిని పాటిస్తుంది. అంతేకాకుండా నిర్వహణ ఖర్చులు కూడా తక్కువగా ఉంటాయి. అందుకే పెట్టుబడి పెట్టేవారికి అదనపు లాభం కూడా ఉంటుంది. ఈ ఫండ్‌లో కనీస పెట్టుబడి రూ.వెయ్యి పెట్టాల్సి ఉంటుంది. ఇక గరిష్టంగా ఎంతైనా పెట్టుకోవచ్చు.అయితే ఐసీఐసీఐ ఇంకా సబ్‌స్క్రిప్షన్ డేట్‌లను ఇంకా ప్రకటించలేదు. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ వెబ్ సైట్‌లో పూర్తి వివరాలను చెక్ చేయాలని బ్యాంకు తెలిపింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందాలనుకునేవారికి ఇది మంచి ఫండ్‌గా చెబుతున్నారు.

# అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం!

తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం స్వల్ప లాభాల్లోనే ముగిశాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే.. సెన్సెక్స్ 112.09 పాయింట్లు పడిపోయి 85,041.45 దగ్గర నిలిచింది. నిఫ్టీ 75.90 పాయింట్లు దిగజారి 26,042.30 వద్ద స్థిరపడింది. ఇక ఈ వారం విషయానికొస్తే.. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కాస్త కోలుకుంటున్నట్టు కనిపిస్తున్నా.. ఇంకా ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి దరిదాపుల్లోనే కొట్టుమిట్టాడుతున్నది. ఈ క్రమంలో మళ్లీ నష్టాలకు లోనైతే మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతినవచ్చు. అయితే ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మద్దతిస్తే.. సూచీలు లాభాల్లో పరుగులు తీయవచ్చు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు,



విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, ఇతర అంతర్జాతీయ పరిణామాలూ కీలకమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 25,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 26,200–26,400 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

గమనిక..: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహ జం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనా ల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించ దు. ఎవరి పెట్టుబడులకు వారిదే బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# వెండి, బంగారం పరుగులకు 3 కారణాలు

బంగారం, వెండి ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి, ప్రత్యేకించి వెండి మునుపెన్నడూ లేని విధంగా దూసుకుపోతోంది. 2025లో అత్యధిక రాబడినిచ్చిన లోహాలలో పంచలోహాలు ఉన్నాయి. కొత్త సంవత్సరంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 2 లక్షలకు, కిలో వెండి ధర 5 లక్షల రూపాయలకు చేరే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదలకు నిపుణులు మూడు ప్రధాన కారణాలను పేర్కొంటున్నారు. మొదటిది, పారిశ్రామిక డిమాండ్. సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, ముఖ్యంగా ఏఐ చిప్స్ తయారీకి వెండి అత్యంత అవసరం. అయితే గనుల నుండి వెండి సరఫరా పరిమితంగా ఉండడంతో డిమాండ్ ఆకాశాన్నంటుతోంది




# ఎదురులేని భారత్.. లంకపై వరుసగా నాలుగో విజయం

## స్పోర్ట్స్

### స్మృతి, షెఫాలీ వీరవిహారం

తిరువనంతపురం

సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం తిరువనంతపురం వేదికగా భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా.. 30 రన్స్ తేడాతో గెలుపొంది సిరీస్‌లో ఆధిక్యాన్ని 4–0కు పెంచుకుంది. మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. 20 ఓవర్లకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 221 రన్స్ చేసింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' స్మృతి మంధాన (48 బంతుల్లో 80, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) తిరిగి ఫామ్‌లోకి రాగా షెఫాలీ వర్మ (46 బంతుల్లో 79, 12 ఫోర్లు, 1 సిక్స్) **హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో కదం తొక్కింది.**

రిచా ఘోష్ (16 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో టీ20ల్లో భారత్.. తమ అత్యుత్తమ స్కోరును నమోదుచేసింది. ఇక ఛేదనలో లంక ధాటిగానే ఆడినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6




వికెట్ల నష్టానికి 191 రన్స్ చేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (37 బంతుల్లో 52, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), హాసిని పెరీరా (33), ఇమేషా దులానీ (29) రాణించారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ (2/24), అరుంధతి రెడ్డి (2/42)కి తలా రెండు వికెట్లు దక్కాయి. సిరీస్‌లో ఆఖరిదైన ఐదో మ్యాచ్ ఈనెల 30న ఇదే వేదికలో జరుగుతుంది.

**పదివేల పరుగుల క్లబ్‌లో..**

ఈ మ్యాచ్‌లో స్మృతి మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 27 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో (మూడు ఫార్మాట్లలో కలిపి) పదివేల పరుగులు పూర్తిచేసిన నాలుగో క్రికెటర్‌గా (భారత్ నుంచి రెండో ప్లేయర్)గా రికార్డులకెక్కింది. మహిళా క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్నవారిలో మిథాలీ రాజ్ (314 ఇన్నింగ్స్‌ల్లో 10,868), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ (343 ఇన్నింగ్స్‌ల్లో 10,652), ఇంగ్లండ్‌కు చెందిన చార్లెస్ ఎడ్వర్డ్స్ (316 ఇన్నింగ్స్‌ల్లో 10,273) మంధాన కంటే ముందున్నారు. అయితే ఈ నలుగురిలో అత్యంత వేగంగా పదివేల పరుగుల మైలురాయిని అందుకున్నది మాత్రం స్మృతి (280 ఇన్నింగ్స్‌ల్లోనే)యే కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో 3 సిక్సర్లు కొట్టిన ఆమె.. భారత్ తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్ (80)లు కొట్టిన హర్మన్‌ప్రీత్ రికార్డు (78)ను అధిగమించింది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లలో 221/2 (స్మృతి 80, షెఫాలీ 79, షెహానీ 1/32, మధుశాని 1/40)బీ

శ్రీలంక: 20 ఓవర్లలో 191/6 (ఆటపట్టు 52, హాసిని 33, వైష్ణవి 2/24, అరుంధతి 2/42)

# అంతర్జాతీయ క్రికెట్‌లో మంధాన మరో రికార్డు..

### రెండో భారతీయురాలిగా ఘనత..!




భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన మరో ఘనత సాధించింది. అన్ని ఫార్మాట్లలోనూ అదరగొడుతున్న భారత వైస్ కెప్టెన్ 10 వేల పరుగుల క్లబ్‌లో చేరింది. అంతర్జాతీయంగా ఈ మైలురాయిని అధిగమించిన నాలుగో క్రికెటర్‌గా, రెండో భారతీయురాలిగా రికార్డు నెలకొల్పింది. త్రివేంద్రంలో జరుగుతున్న నాలుగో టీ20లో 27 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆమె ఈ క్లబ్‌లో చేరింది. ఈ ఏడాది భీకర ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన రికార్డుల మోత మోగిస్తోంది. వన్డే ప్రపంచకప్ ముందు శతకాలతో హొరెత్తించిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఒకే ఏడాది అత్యధిక పరుగులతో రికార్డు నెలకొల్పింది. మూడు ఫార్మాట్లలో దూకుడైన ఆటతో చెలరేగే మంధాన 10 వేల పరుగులు పూర్తి చేసుకుంది. ఈ ఘనతను సొంతం చేసుకున్న నాలుగో మహిళా క్రికెటర్‌గా, రెండో ఇండియన్‌గా అవతరించిందామె. మంధాన కంటే ముందు మిథాలీ రాజ్ ఈ క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఈ మాజీ కెప్టెన్ 10,868 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ సుజీ బేట్స్(10,652 పరుగులు) రెండో స్థానంలో, ఇంగ్లండ్ క్రికెటర్ చార్లొట్టే ఎడ్వర్డ్స్(10,273 పరుగులు) మూడో స్థానంలో ఉన్నారు. 9,301 రన్స్‌తో స్టేఫానీ టేలర్(వెస్టిండీస్) ఐదో ప్లేస్‌లో నిలిచింది. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మేగ్ లానింగ్ 8,352 పరుగులతో ఆరో స్థానంలో ఉంది.

# గంభీర్‌పై మాకు నమ్మకముంది.

### కోచ్ మార్పు వార్తలు ఊహాగానాలే.. బీసీసీఐ క్లారిటీ

ముంబై

భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌ను టెస్టుల్లో తొలగించి ఆ బాధ్యతలను దిగ్గజ బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్‌కు అప్పగిస్తారని వస్తున్న వార్తలపై బీసీసీఐ స్పందించింది. అవన్నీ ఊహాజనితమని, అసలు అలాంటి చర్చే జరుగలేదని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఇదే విషయమై ఆయన మాట్లాడుతూ.. 'కోచ్ మార్పుపై వస్తున్న వార్తలు అవాస్తవం. అవన్నీ పూర్తిగా ఊహాజనితమైనవి. కొన్ని



ప్రముఖ న్యూస్ ఏజెన్సీలు కూడా ఇలాంటివి ప్రచారం చేయడం సరికాదు. అసలు బోర్డులో అలాంటి (కోచ్ మార్పు) చర్చే జరుగలేదు. కొంతమంది వారికి తోచిన విధంగా ఆలోచించి దానిని నిజమని ప్రచారం చేస్తుంటారు. గంభీర్ కాంట్రాక్టు 2027 ప్రపంచకప్ వరకూ ఉంది. అతడిపై మాకు పూర్తి నమ్మకముంది. మేం ఎవరినీ సంప్రదించలేదు' అని తెలిపాడు.